తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
26. 03. 2024
పేజీలు : 08
Follow :

## హోలీ రంగుల కేళీ

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,వేములవాడ, వేములవాడ గ్రామీణం(జనంసాక్షి): హోలీ పండుగ సందర్భంగా ఊరూ వాడా పండుగు సంబరాల్లో మునిగి తేలారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. హోలీ పండుగ వచ్చిందంటే చాలు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ రంగులు పూసుకుంటూ సంబరాలు నిర్వహించుకుంటారు. సోమవారం హోలీ పండుగ సందర్భంగా చిన్నాపెద్ద యువతీ యువకులు కేరింతలు కొడుతూ ఆనందంగా గడిపారు.కులాలకు,మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ హోలీ రంగులు చల్లుకోవడం ద్వారా ఒకరి మధ్య ఒకరికి ప్రేమ వెల్లి విరిసాయి





# వాడిపోతున్న గులాబీ

## కాంగ్రెస్‌లో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్?

### జగిత్యాల బీఆర్ఎస్‌కు మున్సిపల్ ఎఫెక్ట్ ◈ కాంగ్రెస్‌లోకి క్యూ కడుతున్న కార్యకర్తలు




**జగిత్యాల (జనంసాక్షి ప్రతినిధి )**
వెలమ సామాజిక వర్గంతో నిర్మితమైన బిఆర్ ఎస్ పార్టీని వదిలిపెట్టి ఇదే సామాజిక వర్గానికి చెందిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కాంగ్రెస్ లో చేరుతున్నట్లు జిల్లాలో ప్రచారం జోరందుకుంది. ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంట్రాక్ట్ పరమైన అంశాలతో పాటు పెండింగ్ బిల్లును మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కూడా సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించాడని మీడియా ముఖంగా పొగడ్తలతో ముంచెత్తారు. ఈ పొగడ్తలు అందుకోసమేనా..? పార్టీ మారుతున్నారా? అనే చర్చ నమ్ముకున్న కార్యకర్తలను డైలమాలో పడేస్తుంది. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వియ్యంకుడు జగిత్యాల నియోజకవర్గం లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం మెడికల్ కాలేజీ నిర్మాణం కాంట్రాక్టు పనులు చేస్తున్నారు. వీటికి సంబంధించిన కోట్లాది రూపాయల బకాయిలు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది. ఇవి రాబట్టుకోవడానికైనా పార్టీ మారాల్సిన పరిస్థితిలో ఉన్నాయని బయట ప్రచారం జరుగుతుంది. గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఓటమిలో జగిత్యాల పట్టణ ఓటర్లు కూడా ఒక అంశం. తాను ఓడినా..కాంగ్రెస్ పార్టీ గెలిచిందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎప్పుడు చెబుతుంటారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల ను టార్గెట్ చేస్తూ జీవన్ రెడ్డి ఓటమి తెల్లారినుంచె పార్లమెంట్ ఎన్నికల వ్యూహాలకు పదును పెట్టారు . మున్సిపల్ ను చేజిక్కించుకున్న తర్వాత పట్టణ కాంగ్రెస్ పరిస్థితులు మారిపోయాయి. జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి పెద్దాయనకు వెన్ను దన్నుగా భారీ సైన్యాన్ని సిద్ధం చేస్తుంది. బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆమె దినచర్యలో సగం పార్టీని బలోపేతం చేయడం కోసమే ప్రయత్నిస్తున్నారు. పట్టణంలోని ప్రతి వార్డుపై దృష్టి సారించి కుల సంఘాలను సమీకరిస్తున్నారు. ముఖ్యంగా యువత బిజెపి వైపు వెళ్లకుండా జాగ్రత్త పడుతూ కీలకంగా వ్యవహరిస్తున్నారు.గత తొమ్మిది ఏళ్లలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సైన్యం చెల్లా చెదిరిపోయింది. ముఖ్య అనుచరులు కూడా పార్టీ మారడంతో రాజకీయ యుద్ధంలో పిడికెడు మంది నాయకులతో ఒంటరయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తిరిగి వలసలు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో పట్టణంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం కోసం మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి బాధ్యతలు తీసుకున్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డి గెలుపు కోసం నిర్విరామంగా కృషి చేస్తున్న మహిళా ప్రజాప్రతినిధుల్లో జ్యోతి ముందు వరుసలో ఉంటారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెంట తిరుగుతూ పట్టణంలోని ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు నాయకులను సమీకరిస్తూ జీవన్ కు పెద్ద సైన్యాన్ని తయారు చేస్తున్నారు. ఒకవైపు మున్సిపల్ బాధ్యతల్లో భాగంగా మున్సిపల్ పై వస్తున్న ఆరోపణలకు ఎప్పటికప్పుడు సమాధానం చెబుతూనే పెద్దాయన కనుసన్నల్లో వందల సంఖ్యలో పార్టీ కండువాలు కప్పిస్తోంది. మున్సిపల్ పరిధిలో నెల రోజుల నుంచి ప్రతిరోజు కాంగ్రెస్ కు చేరికలు ఊపందుకున్నాయి చైర్ పర్సన్ జ్యోతి జీవన్ రెడ్డి వెంట ప్రధాన భూమిక పోషిస్తున్నారు. జిల్లా మహిళా అధ్యక్షురాలుగా ఉన్న జీవన్ రెడ్డి తమ్ముని సతీమణి తాటిపర్తి విజయలక్ష్మి సభలు సమావేశాల్లో అడపాదడప కనబడుతున్నారనే ప్రచారం బయలుదేరింది. జ్యోతి పట్టణ బిఆర్ఎస్ టార్గెట్ చేసి అనేకమంది యువకులను కాంగ్రెస్ వైపు తిప్పడంలో సక్సెస్ అయిందని చెబుతున్నారు . బి ఆర్ఎస్ లో ఉన్న అసంతృప్తులందరినీ వార్డుల వారిగా వెతుకుతూ కాంగ్రెస్ కండువాలు కప్పుతోంది. పోగొట్టుకున్న చోట వెతుక్కోవాలనే కసితో ఆమె సామాజిక వర్గాన్ని చులకన చేసిన వారిపై రాజకీయ విజయం సాధించడం కోసం పెద్దాయన వెంట యుద్ధమే చేస్తుందని చెప్తున్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికలు కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రాజకీయ వ్యూహాల్లో భాగంగా విస్తృత కార్యచరణ రచిస్తున్నారు. నిజాంబాద్ పార్లమెంట్ సీటు పెద్దాయనకు అధికారికంగా ప్రకటన వెలువడగానే మున్సిపల్ నుంచి పెద్ద ఎత్తున కౌన్సిలర్లు కాంగ్రెస్ లో చేరనున్నట్లు ప్రచారం జరుగుతోంది

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**వేములవాడ మార్చి 25 (జనం సాక్షి)**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ నెలకొంది, ఆదివారం సెలవు దినం సోమవారం హోలీ పండుగ సందర్భంగా సెలవు 2 రోజులు సెలవులు రావడంతో భక్తుల రద్దీ నెలకొంది, సోమవారం భక్తులు క్యూ లైన్లో వేచి ఉండి పుష్కరణలో పుణ్యస్నానాలు ఆచరించి రాజన్నకు ఇష్టమైన కోడముక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ ఎక్కువ ఉన్నప్పటికీ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు , ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో చలువ పందిర్లు,త్రాగు నీరు ఏర్పాటు చేశారు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.



# ‘ఖని’లో చిన్నారిపై కుక్కల దాడి..

### తీవ్రగాయాలు..ఆసుపత్రికి తరలింపు..
### ఉత్తరప్రదేశ్‌లోని ఓ ఆసుపత్రిలో చిన్నారికి ప్లాస్టిక్ సర్జరీ..
### పట్టించుకోని అధికారులు..పాలకవర్గం..
### ఇప్పటికే ‘ఖని’లో అనేక ఘటనలు..



**గోదావరిఖని(జనంసాక్షి):**గోదావరిఖని మార్కండేయకాలనీలోని శ్రీదుర్గానగర్‌లో చిన్నారీపై ఆదివారం రాత్రి ఊరకుక్కలు దాడి చేశాయి.ఈ దాడిలో చిన్నారీ లక్కి తీవ్రంగా గాయపడ్డాడు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన వినోద్ కుటుంబ సభ్యులతో గత రెండు నెలల క్రితం గోదావరిఖనికి వచ్చారు.శ్రీదుర్గానగర్‌లో బిల్డర్ శ్రీధర్ వద్ద కన్‌స్ట్ర క్షన్ పనులు నిర్వహిస్తున్నాడు.వినోద్ శ్రీదుర్గానగర్‌లోనే నివాసమం టు న్నాడు.ఆదివారం రాత్రి చిన్నరీ లక్కీ ఎప్పటిలాగానే ఇంటిముందు ఆడుకుంటున్న సమయంలో కుక్కలు అటువైపుగా పరుగెత్తుకుంటూ వచ్చి లక్కీపై దాడి చేశాయి.లక్కీ కేకలు వేయడంతో తల్లిదండ్రులు వచ్చి కు క్కలను తరిమికొట్టారు.అప్పటికే లక్కీ ముఖం, చేతులపై విచక్షణ రహి తంగా దాడి చేశాయని లక్కీ తండ్రి వినోద్ తెలిపారు.వెంటనే లక్కీని స్థానిక

మిగతా 2లో..

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సునీల్ కుమార్



**రుద్రంగి మార్చి 25 ( జనం సాక్షి )**రుద్రంగి మండలం మానాల గ్రామంలో రుద్రంగి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్ జలపతి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని సోమవారం బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ స్థానిక నేతలతో కలిసి పరామర్శించాడు. ఈ సందర్భంగా మృతురాలి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి మనోధైర్యాన్ని నింపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ,జక్కు మోహన్,జక్కు వంశీ, లక్ష్మీ నరసయ్య, లింగారెడ్డి, రఘుపతి, శంకర్, మహేష్, పండుగ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## హెూలీ సంబరాల్లో పాల్గొన్న సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి



**ముస్తాబాద్ మార్చి 25 ( జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం కేంద్రంలో ఘనంగా హెూలీ వేడుకలు మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో చిన్నా రులతో, గ్రామ యువకులతో మరియు అన్ని పార్టీల నాయకులతో హెూలీ వేడుకలు. జరిపిన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి. మాజీ సర్పంచి దమ్మ రవీందర్ రెడ్డి . చిన్న అంజిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు. యువకులు హెూలీ సంబరాలు నిర్వహించారు. మండల ప్రజలకు ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ అధికారులకు ప్రెస్ మిత్రులకు హెూలీ శుభాకాంక్షలు తెలిపిన .సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి

## ఆనందోత్సవాల మధ్య హెూలీ వేడుకలు



**రుద్రంగి మార్చి 25( జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రంతోపాటు ఉమ్మడి మానాలలో మహిళలు యువత ప్రజలు పెద్ద ఎత్తున ఆనందోత్సవాల మధ్య రంగులు చల్లుకుంటూ హెూలీ పండుగ నిర్వహించుకుని ఒకరికొకరు హెూలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు .ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా యువతి యువకులు, మహిళలు పెద్ద ఎత్తున హెూలీ సంబరాల్లో పాల్గొని రంగులు చల్లుకుంటూ ఆనందోత్సల మధ్య కేరింతలు కొట్టారని అన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఆనందోత్స మధ్య హెూలీ పండుగ నిర్వహించుకున్నారని పిల్లలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉత్తర నక్షత్ర పర్వదినాన అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు




**రుద్రంగి మార్చి 25 ( జనం సాక్షి )**మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం (ఉత్తరా నక్షత్రం) పురస్కరించుకొని ఆలయంలో పూజలు నిర్వహించారు. స్వామివారిని ఆలయాన్ని మామిడి తోరణాలతో పూలతో సుందరంగా అలంకరించారు. శ్రీ అయ్యప్ప స్వామి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు టెంకాయ లో నెయ్యి వేసి జ్యోతి వెలిగించి స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుండి మహిళలు భక్తులు పెద్ద ఎత్తున అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు చేలుకల నారాయణరెడ్డి, గణేష్, ఎర్రం శ్రీనివాస్, చంద్రశేఖర్, దత్తు, రాములు పాల్గొన్నారు.

## అక్లాస్ పూర్ లో శ్రీలక్ష్మీ వెంకటేశ్వరుడి రథోత్సవం

### పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు




**సైదాపూర్:మార్చి 25(జనం సాక్షి )**సైదాపూర్ మండలం ఎగ్లాస్పూర్ గ్రామంలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం లో భాగంగా సోమవారం రథోత్సవ కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను పూల మాలలతో అందంగా అలంకరించి రథోత్సవం పై గ్రామంలోని ఊరులో వాడ వాడ గుండా ఊరేగించారు. ఎగ్లాస్పూర్ గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం స్వాములవారికి చక్రస్నానం చేయించారు .బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం, హెూమ కార్యక్రమంతోపాటు అనేక కార్యక్రమాలను అర్చకుల వేదమంత్రోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు.వచ్చే ఏడాది శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వెలసి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బ్రహ్మోత్సవాలను అందరి సహకారంతో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఆలయ ధర్మకర్తలు మురళీమనోహార్ రావు, ప్రముఖ న్యాయవాధి వేముగంటి జగదీశ్ చందర్ రావు, సహకార సంఘాల జిల్లా ఆధ్యక్షులు కొత్త తిరుపతి రెడ్డి, తాజామాజీ సర్పంచ్ కొత్త రాజిరెడ్డి, వెన్నంపల్లి సోసైటి వైస్ చైర్మన్ గుండేటి శ్రీనివాస్, కొత్త వెంకటనారయణరెడ్డి, కొత్త నాగిరెడ్డిలు చెల్మల్ల రాజేశ్వవర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో పూజరులు చక్రపాణి వెంకట చార్యులు,లక్ష్మీ నరిహరిచార్యులు, శ్రీ నివాస్ చార్యులు,రవీంద్ర చార్యులు ,గ్రామ పంచాయితీ కారోబార్ నర్సింగోజు శ్రీను,భక్తులు గంగిళ్ళ రాంరెడ్డి, గుండేటి వెంకటేశం,గాజుల రమేష్,కృష్ణ, కార్తిక్ రెడ్డి,సత్యం ,సత్యనారయణ,వెము గంటి వెంకటేశ్వర్ రావు, మనోహార్,గంగిళ్ల మేఘన, రాంపెల్లి పద్మ,గుమ్మడి మదు, సంపత్,వోడ్నాల శ్రీనివాస్, రాపెల్లి రమేష్,బాలకృష్ణ,మర్రి తిరుపతి, చిక్కుల శ్రీను,రాజు, ఆవుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామివారి కి మొక్కులు చెల్లించుకున్న ప్రభుత్వ విప్



**రుద్రంగి డిసెంబర్ 25 (మన తెలంగాణ)** రుద్రంగి మండల కేంద్రంలో సోమవారం వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ స్థానిక ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి ముడుపులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గంగపుత్ర ఆరాధ్య దైవం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ని దర్శించుకుని ఎమ్మెల్యేగా విజయం సాధించాలని కోరుతూ ముడుపులు కట్టడం జరిగిందని నేడు పౌర్ణమి సందర్భంగా స్వామివారి కల్యాణ మహెూత్సవంలో పాల్గొని అట్టి ముడుపులు చెల్లించి స్వామివారి కీర్తనలు తీసుకోవడం జరిగిందని ఆ స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్టు తెలిపారు. మండల ప్రజలందరూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక జడ్పీటిసి గట్ల మీనయ్య, సెస్ డైరెక్ట్ ఆకుల గంగారం ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి, మాజీ సర్పంచ్ ప్రబలత మనోహర్, కాంగ్రెస్ నాయకులు గండి నారాయణ, ఇప్ప మహేష్, దయ్యాల శ్రీను, తర్రే లింగం, ఎర్రం గంగ నరసయ్య, గడ్డం శ్రీనివాస్, మాడిశెట్టి అభిలాష్, దువ్వాక గంగాధర్, పూదరి మహిపాల్, గుగ్గిళ్ళ వెంకటేశం, అక్కినపల్లి శ్రీనివాస్, దయ్యాల శ్రీనివాస్, ఎకిలిపురం రవి, ఆర్మూర్ నరసయ్య, సిరికొండ రవి, ధ్యావాలా రవి దిలీప్ బీ.ఆర్.ఎస్ నాయకులు దెయ్యాల కమలాకర్, మంచే రాజేశం, కేసిరెడ్డి నర్సిరెడ్డి, చెప్పాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్న స్నేహితుడికి చేయూత



**రామగిరి, (జనంసాక్షి) :** కష్టాల్లో వెన్నంటి ఉండి.. ఆపదలో మేమున్నామంటూ స్నేహితుడికి అండగా నిలిచారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన తమ మిత్రుడు రోడ్డ శంకర్ అనివార్య కారణాల వల్ల రెండు కిడ్నీలు ఫెయిల్యూర్ అవ్వడం వల్ల డయాలిసిస్ చేసుకుంటున్న మిత్రుడు శంకర్ ఆరోగ్య పరిస్థితి చూసి చలించిన మిత్రులు సంతోషంలో ఉన్నప్పుడే కాదు.. బాధల్లో కూడా తోడుండాలని నిర్ణయం తీసుకొని తమతో చదివిన మిత్రులందరికీ విష యాన్ని తెలిపి అందరూ ఒకటే తమ మిత్రునికి ఎలాగైనా సహాయం చేయాలని అందరి సహకారముతో 1,08,767/- రూపాయలను సోమవారం కలిసి అందజేశారు.

## లక్ష్మీ నరసింహ స్వామివారి కి మొక్కులు చెల్లించుకున్న ప్రభుత్వ విప్

**రుద్రంగి డిసెంబర్ 25 (మన తెలంగాణ)** రుద్రంగి మండల కేంద్రంలో సోమవారం వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ స్థానిక ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి ముడుపులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గంగపుత్ర ఆరాధ్య దైవం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ని దర్శించుకుని ఎమ్మెల్యేగా విజయం సాధించాలని కోరుతూ ముడుపులు కట్టడం జరిగిందని నేడు పౌర్ణమి సందర్భంగా స్వామివారి కల్యాణ మహెూత్సవంలో పాల్గొని అట్టి ముడుపులు చెల్లించి స్వామివారి కీర్తనలు తీసుకోవడం జరిగిందని ఆ స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్టు తెలిపారు. మండల ప్రజలందరూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక జడ్పీటిసి గట్ల మీనయ్య, సెస్ డైరెక్ట్ ఆకుల గంగారం ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి, మాజీ సర్పంచ్ ప్రబలత మనోహర్, కాంగ్రెస్ నాయకులు గండి నారాయణ, ఇప్ప మహేష్, దయ్యాల శ్రీను, తర్రే లింగం, ఎర్రం గంగ నరసయ్య, గడ్డం శ్రీనివాస్, మాడిశెట్టి అభిలాష్, దువ్వాక గంగాధర్, పూదరి మహిపాల్, గుగ్గిళ్ళ వెంకటేశం, అక్కినపల్లి శ్రీనివాస్, దయ్యాల శ్రీనివాస్, ఎకిలి పురం రవి, ఆర్మూర్ నరసయ్య, సిరికొండ రవి, ధ్యావాలా రవి దిలీప్ బీ.ఆర్.ఎస్ నాయకులు దెయ్యాల కమలాకర్, మంచే రాజేశం, కేసిరెడ్డి నర్సిరెడ్డి, చెప్పాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

